# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 194 మంగళవారం 24- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# ఏపీలో భారీ స్టీల్ ప్లాంట్ ప్రారంభం

**అమరావతి, మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు సోమవారం భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రులు కుమార స్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, అనితతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏఎమ్ - ఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, ప్రపంచ దిగ్గజ కంపెనీలైన ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీలు ఈ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2,164 ఎకరాల్లో రెండు దశల్లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగనుంది. తొలి దశలో 7.3 మిలియన్ టన్నులు, రెండో విడతగా 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పనులు చేపడతారు. ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా బుచ్చిరాజుపేటలో 102.18 ఎకరాలు, చందనాడలో 840.2 ఎకరాలు, డీఎల్ పురంలో 674.39 ఎకరాలు, రాజయ్యపేటలో 36.62 ఎకరాలు, వేంపాడులో 510.92 ఎకరాలను ఈ ఉక్కు కర్మాగారానికి కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా 1.25 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అంచనా.

# భారీగా తగ్గిన క్రూడాయిల్ ధరలు..




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుడ్ న్యూస్ చెప్పారు. ఇరాన్ యుద్ధానికి ఐదు రోజులు బ్రేక్ ఇస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్, అమెరికా మధ్య రెండ్రోజులుగా జరుగుతున్న చర్చలు యుద్ధాన్ని ముగించగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముడి చమురు ధరలు భారీగా దిగి వచ్చాయి. అంతకు ముందు, ఈ రోజు (సోమవారం) ఉదయం ముడి చమురు ధర బ్యారెల్‌కు 114 డాలర్లకు చేరి షాకిచ్చింది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన తర్వాత ముడి చమురు ధర భారీగా దిగి వచ్చింది. బ్యారెల్‌కు ఏకంగా 13 శాతం తగ్గింది. 114 డాలర్ల నుంచి ఏకంగా 17 డాలర్లు తగ్గి 96 డాలర్లకు దిగి వచ్చింది. 'పశ్చిమాసియాలో యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేసే విషయమై ఇరాన్‌తో రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నాం' అని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా తెలిపారు కాగా, అమెరికా అధ్యక్షుడు భయంతోనే వెనక్కి తగ్గారని ఇరాన్ ప్రకటించింది తమ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని ఇరాన్ అధికారిక టెలివిజన్ పేర్కొంది. అఫ్గానిస్థాన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కూడా ఇదే తరహాలో స్పందించింది.



5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

# ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్:మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.

దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డికి ఘన నివాళి: మంత్రి లోకేశ్





**అమరావతి, మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఈరోజు(సోమవారం) ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు ఘన నివాళులు

2లో

# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు: పవన్



**అమరావతి, మార్చి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సమస్త జీవజాతులకూ ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో పాటు నీటి సంరక్షణకు ఎన్డీయే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. 'పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా జల్‌జీవన్ మిషన్, ఉపాధి హామీ పథకం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టాం. సుస్థిర నీటి వనరుల అభివృద్ధి నుంచి సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ కోసం తీసుకుంటున్న ఈ చర్యలు భవిష్యత్తు అవసరాలకు నీటి భద్రతను కల్పిస్తాయి' అని పవన్ పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా.. ప్రతి నీటి బొట్టునూ సంరక్షిద్దాం- మన భవిష్యత్తును రక్షిద్దాం అని ప్రతినబూనాలని పవన్ పిలుపునిచ్చారు.

# మిళనాడులో ఎన్డీయే సీట్ల పంపకాల ఖరారు... అన్నాడీఎంకేకు 170, బీజేపీకి 27 సీట్లు

**చెన్నై: మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారంనాడు పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకేఅధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగ ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు.

పంపకాలు ఇలా..

సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల

2లో



# ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్: చంద్రబాబు



**అమరావతి, మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ

2లో



## శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డికి ఘన నివాళి: మంత్రి లోకేశ్

అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సైతం వెంకటరెడ్డికి ఘన నివాళులు అర్పించారు. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప నాయకుడంటూ ప్రశంసించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ ఘననివాళులు అర్పిస్తున్నాను. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తోంది. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి గారి సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

## మిళనాడులో ఎన్డీయే సీట్ల పంపకాల ఖరారు... అన్నాడీఎంకేకు 170, బీజేపీకి 27 సీట్లు

కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: పీయూష్ గోయల్

సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్: చంద్రబాబు

స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తున్నాం. కేంద్రం సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది. ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. క్వాంటమ్ వ్యాలీకి కేరాఫ్‌గా అమరావతి మారబోతోంది. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాబోతోంది' అని అన్నారు.

**సీఎం చంద్రబాబు వల్లే ఏపీకి పెట్టుబడులు: డిప్యూటీ సీఎం పవన్**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజలకు అధిక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆర్సెలార్ పెట్టుబడులు తమలో విశ్వాసం మరింత పెంచాయని అన్నారు. చంద్రబాబు వంటి దార్శనిక నేత ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, చంద్రబాబు వల్లే ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయని అమిత్ షా కూడా చెప్పారని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని తెలిపారు.

**ప్లాంట్ ఏర్పాటుతో ప్రపంచ పటంలో అనకాపల్లి: లోకేశ్**

ఏపీలో పెట్టుబడులు పెట్టాలని 2019లోనే ఆదిత్య మిట్టల్‌ను కోరామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే స్టీల్‌ప్లాంట్ కోసం ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానమన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో ప్రపంచ పటంలో అనకాపల్లి ఉంటుందని వెల్లడించారు. ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. పెట్టుబడిదారుల్లో సీఎం చంద్రబాబు విశ్వాసం నింపారని, ప్లాంట్‌కు కేంద్రమంత్రి కుమారస్వామి వేగంగా అనుమతులు ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు.

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తోనే ఏపీ ప్రజలకు మేలు: కుమారస్వామి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనే ఏపీ ప్రజలకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కుమారస్వామి అన్నారు. లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడంటూ ప్రశంసించారు. నారా లోకేశ్ మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉక్కు రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. విశాఖ ఉక్కును ఆర్థికంగా ఆదుకున్నామని వెల్లడించారు.

## నా కుమారుడు మహేశ్ యాదవ్‌కు ఎలాంటి డ్రగ్స్ అలవాట్లు లేవు: పుట్టా సుధాకర్

**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కడప జిల్లా, తెలంగాణ రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు వివాదంపై కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(సోమవారం) కడప జిల్లాలో మీడియాతో ఆయన మాట్లాడారు. తన కుమారుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ డ్రగ్స్ కేసులో చిక్కుకోవడంపై క్లారిటీ ఇచ్చారు. డ్రగ్స్ కేసుపై పుట్టా సుధాకర్ యాదవ్ వివరణ

'నా కుమారుడు నిరపరాధి' అని తెలిపారు. తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి ఎంపీ మహేశ్ కుమార్ యాదవ్ వెళ్లిన మాట నిజమేనని పుట్టా సుధాకర్ యాదవ్ అంగీకరించారు. అయితే, తన కుమారుడికి ఎలాంటి చెడు అలవాట్లు లేవని, ముఖ్యంగా డ్రగ్స్ తీసుకునే అలవాటు అస్సలు లేదని స్పష్టం చేశారు.

## ధరణికోటలో పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రవీణ్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అమరావతి మండలం ధరణికోటలో పంట పొలాల పరిశీలించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . పంటపొలాలు,మిరప కల్లాల్లో తిరిగి రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించిన ఎమ్మెల్యే. రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులకు అందేలా పని చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే.

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రన్న సారథ్యంలో అనేక నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందన్న ఎమ్మెల్యే. విత్తనం నాటిన నాటి నుండి పంటను అమ్ముకునేంత వరకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్న ఎమ్మెల్యే.

కార్యక్రమంలో మండల పార్టీ మంచినేని రాజా, మల్లాది విష్ణు, నాగోతు నాగార్జున, చిరుమామిళ్ల శౌరియ, నరుకులపాడు సొసైటీ చైర్పర్సన్ భాష్యం జగదీష్, కన్యధార వసంతరావు, మద్దూరు సొసైటీ చైర్ పర్సన్ భావన సూర్యనారాయణ, నాయకులు నీరుకొండ కోటేశ్వరరావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్







**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** అమరావతి మండలం ధరణికోట లో జరిగిన రైతన్నా – మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. రైతులతో మమేకమై రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించిన ఎమ్మెల్యే. అన్నదాత సుఖీభవ పథకం కింద మండలంలో 10,259 మంది రైతుల ఖాతాల్లో 20.4 కోట్లు జమ అయిందన్న ఎమ్మెల్యే. వ్యవసాయం అంటే దండగా కాదు పండగ అని నిరూపించేలా రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే. రానున్న రోజుల్లో మరింతగా వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసే విధంగా కొత్త పథకాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జాన్ సైదా, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మల్లాది విష్ణు, దండ నాగేంద్ర, వైకుంటపురం శ్రీనివాస్, కన్యధార వసంతరావు, నీరుకొండ కోటేశ్వరరావు, ఎడ్లూరి దానియేలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** అమరావతి అంబేద్కర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనికి చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .

విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న విద్య,ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల అమలును అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో విచారణ..



**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారుకాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి . గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# ఇచ్చిన మాటను నిలుపుకున్న కూటమి ప్రభుత్వం ఆశీర్వాదం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం అచ్చంపేట మండల కేంద్రంలో రైతన్న... మీకోసం వారోత్సవాలు సందర్భంగా రైతన్నకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందాం, అన్నదాత కుటుంబాల్లో ఉగాదికే ఆనందం తెచ్చాం, అన్నదాత పిఎం కిసాన్ పథకాల ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఘనత కూటం ప్రభుత్వం కి దక్కుతుందని అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం ఆధ్వర్యంలో సోమవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రైతన్నలకు ప్రభుత్వం రైతులకి సహకరిస్తున్న విధానాన్ని తెలియజేస్తూ రైతన్నలు చెమటోడ్చి బాగు చేసే ప్రతి ఎకరం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది, మీరు పండించే ప్రతి పంట ఈ రాష్ట్రానికి ఒక బలం, అందుకే రైతు సంక్షేమం, రైతు గౌరవం, రైతు కుటుంబ భద్రత అని ముఖ్యమంత్రివర్యులు చంద్రన్న చేస్తున్న కార్యక్రమాల గురించి నాయకులు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల ఏవో వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జెస్ బత్తుల శ్రీనివాసరావు, యడ్లపల్లి బుచ్చిబాబు, నాయకులు వెనిగండ్ల కోటయ్య, తాళ్లూరు సుబ్బారావు, కొపురావూరి కోటేశ్వరావు, షేక్ కాసుల, తిరవాయి పాటి ఆంజనేయులు ,మండల సేవక్ కోట చంటి , బోదెల సామిబిరెడ్డి, అంగలూరి తిరుపతిరావు, అచ్చి నరసింహారావు, తెల్లపాటి రత్నకుమారి, అడ్డగిరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# నరసరావుపేటలో యువకుల బైక్ రేసింగ్ స్టంట్ల పై మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన నరసరావుపేట డిఎస్పి యం.హనుమంతరావు

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పట్టణంలో మరియు రూరల్ పరిధిలో యువకులు జరిపిన బైక్ రేసింగ్ విషయంను పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. యువకులు చేసిన బైక్ రేసింగ్ విషయం తమ దృష్టికి వచ్చిందని డిఎస్పి హనుమంతరావు తెలిపారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమై తమ సిబ్బందిని అక్కడికి పంపించామన్నారు. బైక్ రేసర్లు నరసరావుపేటకు చెందిన వారని,వాళ్లను గుర్తించామన్నారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని ఆయన తెలిపారు.ప్రత్యేక నిఘా సిబ్బందిని నియమించి అన్ని ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని పిల్లల్ని సక్రమమైన మార్గంలో పెంచాలని సూచించారు. ఇలాంటి స్టెంట్ల వలన చేసిన వారే కాకుండా పక్క వారు కూడా ప్రమాదాలకు గురవుతారని అన్నారు. ఇలాంటి



సంఘటనలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# నెల్లూరులో మత్స్యకారుల సమస్యలపై కీలక సమావేశం



**మార్చి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు: కలెక్టరేట్‌లో మత్స్యకారుల సమస్యలపై విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తమిళనాడుకు చెందిన మరబోట్లు మన ప్రాంత మత్స్యసంపదను దోచుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానిక మత్స్యకారులు నాలుగు మరబోట్లను తమ ఆధీనంలోకి తీసుకుని జువ్వెలదిన్నె హార్బర్‌లో ఉంచినట్లు తెలిపారు. అయితే ఆ బోట్లను కాపలాదారుడు, పెద్దకాపులు విడుదల చేశారని మత్స్యకారులు చెబుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మధ్య సమస్య చాలా కాలంగా కొనసాగుతోందని చెప్పారు. ఒకరోజు రాత్రి పాండిచ్చేరి, కారైకాల్ ప్రాంతాల నుంచి వచ్చిన యజమానులు ఆ బోట్లను తరలించుకుపోయారని వెల్లడించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు చెప్పారు. మత్స్యకారుల భద్రత కోసం రెండు ప్రత్యేక స్పీడ్ బోట్లతో గస్తీ ఏర్పాటు చేయనున్నట్లు, మెరైన్ పోలీస్ స్టేషన్ల బోట్లను వెంటనే మరమ్మత్తు చేయించనున్నట్లు తెలిపారు. పోలీస్, ఫిషరీస్, మెరైన్, అటవీ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేశారని, మత్స్యకారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తోపాటు కలెక్టర్ హిమాన్షు శిక్లా, ఎస్పీ అజితా, ఎమ్మెల్సీ బీదా, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, ప్రశాంతిరెడ్డి, పాశం, విజయశ్రీ పాల్గొన్నారు.

# విజయవాడలో తక్కువ ధరకే బంగారం పేరిట మోసం.. నకిలీ పోలీసుల ముఠా అరెస్ట్

**మార్చి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ, మార్చి 23 విజయవాడ నగరంలో అమాయకులను లక్ష్యంగా చేసుకుని, తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామనే ఆశ చూపి మోసం చేయాలనుకున్న ముఠాను విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఓ మాజీ హోంగార్డ్.. ఎస్సై వేషంలో వచ్చి దబాయించడం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తక్కువ ధరకు బంగారం పేరుతో మోసం..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి, విజయవాడకు చెందిన వర్మ అనే వ్యక్తి తక్కువ ధరకు బంగారం ఇస్తానని ఆశ చూపించాడు. బయట మార్కెట్ ధర కంటే చాలా తక్కువకే ఇస్తానని నమ్మించి.. ప్రసాద్‌ను హైదరాబాద్ నుంచి విజయవాడకు రప్పించాడు.

పోలీసుల వేషధారణలో నాటకం..

ప్రసాద్, వర్మలు బంగారం డీల్ కోసం కలుసుకున్న సమయంలో, పక్కా ప్లాన్ ప్రకారం ఓ ముఠా ఎంట్రీ ఇచ్చింది. ఈ ముఠాలో హరికృష్ణ అనే మాజీ హోంగార్డ్.. సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) యూనిఫాంలో వచ్చాడు. అతడితో పాటు కిరణ్, సురేశ్ అనే వ్యక్తులు కానిస్టేబుల్స్ వేషంలో వచ్చారు.

బెదిరింపులకు యత్నం..

అక్రమంగా బంగారం కొంటున్నారనే నెపంతో ప్రసాద్‌ను బెదిరించి, అతని వద్ద ఉన్న నగదును కాజేయాలనేది వీరి ప్లాన్. పోలీసులుగా నమ్మించి భయభ్రాంతులకు గురిచేయాలని వారు భావించారు.




టాస్క్‌ఫోర్స్ రంగ ప్రవేశం..

ఈ వ్యవహారంలో బాధితుడు ప్రసాద్ ముందే అప్రమత్తమయ్యాడు. వర్మ ప్రవర్తనపై అనుమానం రావడంతో, అతను ముందే విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు ప్రసాద్‌ను ట్రాప్ చేసే సమయంలో, అప్పటికే అక్కడ మాటు వేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. మాజీ హోంగార్డ్ హరికృష్ణతో పాటు వర్మ, కిరణ్, సురేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న నకిలీ ఐడెంటిటీ కార్డులు, పోలీసు యూనిఫాంలను స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని గుర్తింపు పొందిన నగల దుకాణాల్లోనే కొనాలని సూచించారు. తెలియని వ్యక్తులతో రహస్యంగా నగదు లావాదేవీలు జరపడం ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు.

# గారపాడు అందుకు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గ :** పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు కోసూరు మండలాల మీదగా వెళ్లే గారపాడు అందుకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని పెదకూరపాడు నియోజకవర్గంలోని ప్రజలు వాహనదారులు సోమవారం తెలిపారు రాత్రి వేళల్లో ఈ రహదారి మీదగా ఎల్లాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వెళ్ళాలి అని మీడియాతో పోయారు గత కొంతకాలంగా పేపర్లలో ఈ రోడ్డు వేయాలని ప్రకటనలు వస్తున్న అధికారులు పట్టించుకోవట్లేదని ప్రజలు అంటున్నారు నియోజకవర్గంలో ఆయా మండలాల్లోని అంధకారంగా ఉన్న రోడ్లు చక్కగా నిర్మిస్తున్న గౌరవ ఎమ్మెల్యే ప్రవీణ్ గారు ఈ రోడ్డు వైపు చూడాలని పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు అంటున్నారు

# బుచ్చయ్యపాలెం రోడ్డు వైపు వెళ్లే గుంట పూడ్చాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు గ్రామం నుండి బుచ్చయ్యపాలెం, హుస్సేనగరం, అత్తులూరు వెళ్లే మార్గం వద్ద గత రెండు నెలలుగా పెద్ద గొయ్యి ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. దీనిని అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని వాహనదారులు ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఒకవైపు ఎమ్మెల్యే ప్రవీణ్ రోడ్లపై ప్రత్యేక దృష్టి పెడితే ఇలాంటి గుంటలు అధికారులు మరమ్మతులు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని ప్రజలు అంటున్నారు .

# సిబ్బంది కొరతతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు.

పనిచేయని కంప్యూటర్స్.



**క్రైమ్ కౌంటర్ : చిలకలూరిపేట–** పట్టణంలోని మద్ది నగర్ లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో ఓపీ లు బాగా ఆలస్యం అవుతున్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చెందినా అన్ని వైద్య సదుపాయాలు కలిగినా రిసెప్షన్ లో కంప్యూటర్ లు పనిచేయడం లేదని ఉదయం వస్తే మద్యాహ్నం వరకు ఓ పీ రాయడంలేదని ఆసుపత్రి కి వచ్చిన రోగులు తెలిపారు. దూరప్రాంతాల నుండి పిల్లలను తీసుకువచ్చి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే రోగులు భయపడతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# క్రైం కౌంటర్ ప్రకాశం

మంగళవారం 24 మార్చి 2026




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... గ్యాస్ కొరత తీర్చండి మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన మార్కాపురం హోటల్స్, స్వీట్ షాప్ అధినేతలు గ్యాస్ కొరత వలన చాలా ఇబ్బంది పడుతున్నా మని వారు జెసికి తెలిపారు, మాకు కమర్షియల్ గ్యాస్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో నటరాజ్ హోటల్ ప్రసాద్, స్పైసి రెస్టారెంట్ మధు, అభిరుచి రెస్టారెంట్ ప్రదీప్, నవరంగ్ రెస్టారెంట్ ప్రవీణ్ మరియు పట్టణంలోని హోటల్స్ యజమానులు స్వీట్ షాప్ యజమానులు పాల్గొన్నారు...

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మౌలాభి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆర్థిక సాయం




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా... గిద్దలూరు టౌన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన పోతుగంటి మౌలాబి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధితురాలి కుమారుడు, వికలాంగుడైన పోతుగంటి దస్తగిరిని పిలిపించి పరామర్శించారు. తక్షణ సహాయంగా ?10,000 ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఒంగోలులోని సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, మౌలాబికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితురాలి కుమారుడు వికలాంగుడైన దస్తగిరి తో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము అందించిన 10000 రూపాయలను ఆసుపత్రి ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు అంతేకాకుండా ఏ అవసరం ఉన్నా తనను వచ్చి కలవాలని దస్తగిరికి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మౌలాబి కుమారుడు దస్తగిరి ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ నివాసులు పాల్గొన్నారు.....

## ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం: మంత్రి అనగాని



అమరావతి, మార్చి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్): ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరగనుందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లాలో ... అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాలు మిగిల్చాయి. అర్ధవీడు మండలం నాగులవరం గ్రామానికి చెందిన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత రెండు రోజులుగా బలమైన ఈదురు గాలులు, వర్షాల కారణంగా తీరా పంట చేతికి వచ్చే సమయానికి మొక్కజొన్న పంట పొలాలు ధ్వంసం అవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.....

## శ్రీశైలం మల్లన్నకు రికార్డ్ ఆదాయం.. నెల రోజుల్లో 7.19 కోట్లు




క్రైమ్ కౌంటర్ న్యూస్... నంద్యాల(శ్రీశైలం) శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి ఉగాది మహోత్సవాల వేళ రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. గత 30 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ? 7,19,58,064 నగదు వచ్చినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. నగదుతో పాటు 122 గ్రాముల బంగారం, 6.5 కేజీల వెండి, వివిధ దేశాలకు చెందిన విదేశీ కరెన్సీని భక్తులు మొక్కుబడిగా చెల్లించుకున్నారు. శనివారం కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు......

## పెన్షన్ పెంపు చేయాలనీ జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంకల్ప వేదిక



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....పెన్షన్ పెంపు చేయాలనీ జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంకల్ప వేదిక వై. పాలెం ఆర్టీఐ ఇంచార్జ్ లు కాకర్ల రాజు, గుడ్డెపోగు యర్రయ్య మార్కాపురం జిల్లా మార్కాపురం కలెక్టర్ ఆఫీస్ లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ బి.శ్రీనివాసులు ను కలిసిన ప్రజా సంకల్ప వేదిక వై. పాలెం ఆర్టీఐ ఇంచార్జ్ లు కాకర్ల రాజు, గుడ్డెపోగు యర్రయ్య అనంతరం పెద్దారవీడు మండలం, సుంకేసుల గ్రామ నివాసి గత 5 సంవత్సరాల కిందట భూతపాటి అబ్రహం అనే వ్యకి విధ్యుత్ షాక్ కు గురై రెండు కాళ్ళు లేకపోవడం అలాగే ఒక చెయ్యి పూర్తిగా పనిచేయకపోవడం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాని వికలాంగుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఎలాంటి జీవనాదారం లేదు కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు పని చేస్తే తప్ప పూట గడవని పరిస్థితి మాది అని ఆయనకు వివరించారు. ప్రస్తుతం 6 వేలు పెన్షన్ మాత్రమే వస్తుందని జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసి10 వేలు పెన్షన్ ఇవ్వాలని మరియు వీల్ చైర్ కూడా అందజేయాలనీ ఆయనకు అర్జీ సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందించి వికలాంగుల పెన్షన్ సంబందించిన అధికారులతో మాట్లాడి త్వరలో మీకు 10 వేలు పెన్షన్ మరియు వీల్ చైర్ అందిస్తామని ఆయన తెలిపారు.....

## అప్పారి వెంకటస్వామి జీవితం నేటి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం- కిలారి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన దాచూరి రామిరెడ్డి విజ్ఞాన భవన్ లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా యు.టి.ఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూఈ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య మరణానంతరం ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ లో వచ్చిన పెడ ధోరణులు ను ఎదిరించి చెన్నుపాటి ఆశయ సాధనకు ఏ.వీ.ఎస్ విశేషంగా కృషి చేశారని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) స్థాపనకు ఆనాటి పరిస్థితులే దారితీసాయని పేర్కొన్నారు. 1974 లో యుటిఎఫ్ ఏర్పడినప్పటి నుండి 2000 సంవత్సరం కాకినాడ రజితో త్సవాల వరకు 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో కునారిల్లుతున్న ఉపాధ్యాయుల జీవనస్థితిగతులు మార్చడానికి సమరశీల పోరాటాలు చేసి విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ సంక్షేమానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉద్యమ అవసరాల కోసం 15 సంవత్సరాల సర్వీసును వదులుకున్న త్యాగమూర్తి అని, వారి నిరాడంభరత, నిజాయితీ, త్యాగం, ఆర్థిక క్రమశిక్షణ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వెంకటస్వామీ స్ఫూర్తి తో నేటి కార్యకర్తలు విద్యారంగం పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గొర్రెపాటి మధుసూదన్ రావు, సీనియర్ కామ్రేడ్ పి. మురళీకృష్ణ, ఎస్.ప్రసన్నకుమారి మండల శాఖల అధ్యక్ష,కార్యదర్శులు దామకొండ నాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, కంద్రా వెంకటరావు, మక్కెన రమేష్ బాబు,మన్నం మాధవరావు, ఎం.హనుమంతరావు,సి.హెచ్ లక్ష్మీనారాయణ, ఓ.వి రమణయ్య, పి.వి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ అందక నిరసన




ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,మండలంలోని కరేడులో వంట గ్యాస్ సకాలంలో అందక నెల రోజుల నుండి ఇబ్బందులకు గురీవుతున్నామని గ్రామ ప్రజలు సోమవారం నిరసన తెలియ జేశారు. గ్యాస్ బుక్ చేసుకుంటే 45 రోజులకి వస్తుందని దానివలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఒక గ్యాస్ సిలిండర్ 20 రోజులు మాత్రమే వస్తుంటే మరో 25 రోజులు ఏ విధంగా ఇబ్బందులు పడాలని ప్రశ్నించారు గత పది సంవత్సరాల క్రితం కట్టెల పొయ్యిల మీద వంట చేసుకునే వారని అని నేడు అది లేకుండా పోయిందని కట్టెలు దొరికే పరిస్థితి లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రతినిత్యం ప్రజలకు వంట గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణమైన ప్రజలు రకరకాలుగా ఇబ్బందులు గురవుతున్నారని హోటల్ కి వెళ్లి ఇడ్లీ కావాలన్నా గతంలో నాలుగు ఇడ్లీ ఇచ్చే వాళ్ళు రెండు ఇడ్లీ మాత్రమే ఇస్తున్నారని అదేవిధంగా అన్ని వ్యాపార రంగాలలో ప్రజలు నిలువు దోపిడీ గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓ కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేసిన గ్రామ పెద్దలు!

మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్): శ్రీకాకుళం జిల్లా, ప్రపంచం అన్ని రంగాల్లో పరుగులు తీస్తున్న ఈ ఆధునిక కాలంలోనూ అనాగరికం రాజ్యమేలుతోంది అనడానికి ఈ ఘటన నిదర్శనం. భూ రికార్డ్ రెవెన్యూలో తారుమారు చేస్తున్నారనే ఆరోపణలతో ఓ కుటుంబాన్ని గ్రామస్థులు వెలివేశారు. రణస్థలం మండలం కొండములగాం గ్రామంలో చోటుచేసుకున్న ఈ సామాజిక బహిష్కరణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భూ సంబంధిత విషయాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేస్తున్నట్లు గ్రామ పెద్దలు, ప్రజలు ప్రకటించారు. కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేస్తూ గ్రామస్థులు తీర్మానించారు. ఆ కుటుంబాన్ని కొండములగాం గ్రామంలో పనులకు, శుభకార్యక్రమాలకు పిలకూడదని దండోరా వేయించారు. సదరు కుటుంబం భూ రికార్డ్ రెవెన్యూలో తారుమారు చేయటం, ఎన్నిసార్లు గ్రామ పెద్దలు చెప్పినా.. పెడచెవిన పెట్టడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక అధికారులు విచారణ చేపట్టారు. సామాజిక బహిష్కరణ నేరమని అధికారులు తెలిపారు. అలానే ఇలాంటి చట్ట వ్యతిరేక పనుల నిర్మూలనపై గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



# డాక్టర్ ధన్యాసి మాలకొండయ్య మృతి



, క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలో మాలకొండయ్య డాక్టర్ పేరుగాంచిన ధన్యాసి మాలకొండయ్య ఈరోజు ఉదయం వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. ఆయన 50 సంవత్సరాలుగా కందుకూరు పట్టణంలో ప్రగతి నర్సింగ్ హోమ్ స్థాపించి ఎంతోమంది పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు. అంతేకాకుండా కొండపిసమితి మొట్టమొదటి అధ్యక్షుడిగా దివి కొండయ్య చౌదరి ఆశీర్వాదంతో గెలుపొంది ప్రజలకు సేవలందించారు. ఆయన మృతికి కందుకూరు ప్రముఖులు డాక్టర్లు రాజకీయ నాయకులు ప్రజలు తమ సంతాపాన్ని తెలియజేశారు. వారికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు. కందుకూరులో ప్రముఖ డాక్టర్ గా పేరుగాంచిన ధన్యాసి శ్రీనివాసన్ ఆయన రెండవ కుమారుడు.

## ఊపిరి ఉండగానే అంత్యక్రియలకు ఏర్పాట్లు

### కుటుంబ సభ్యులపై బంధువుల ఆగ్రహం
### తిరిగి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి
### ఎన్టీఆర్ జిల్లా ఆళ్లూరుపాడులో ఘటన

**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పెనుగంచిప్రోలు రూరల్/వత్సవాయి, బతికున్న మనిషిని ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకొచ్చి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసిన అమానుష ఘటన ఇది. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం ఆళ్లూరుపాడులో ఆదివారం ఈ దారుణం చోటుచేసుకుంది. వివరాలివీ.. ఆళ్లూరుపాడుకు చెందిన వెంకటేశ్వర్లు (55) వారం కిందట అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ను ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయినా ఆరోగ్యం మెరుగుపడకపోవటంతో రెండు రోజుల క్రితం విజయవాడలోని ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యసేవలు చేయించారు. అయినా పరిస్థితి విషమించింది. ఆక్సిజన్ తొలగిస్తే చనిపోతాడని వైద్యులు చెప్పడంతో, ఇక బతకడని భావించి ఆదివారం ఉదయం అంత్యక్రియలు చేస్తామని బంధువులకు సమాచారం ఇచ్చారు. దీంతో బంధువులంతా ఉదయానికల్లా ఆళ్లూరుపాడులోని వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఇంటి ముందు షామియానాలు, కుర్చీలు వేశారు. ఏసీ బాక్స్ సిద్ధం చేసి మృతదేహం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు 10 గంటల సమయంలో అంబులెన్స్‌లో వెంకటేశ్వర్లును గ్రామానికి తీసుకొచ్చారు. ఆయన్ను చూసిన బంధువులు ఊపిరితో ఉన్నట్టు గుర్తించి ఇలా ఎలా తీసుకొస్తారని కుటుంబ సభ్యులను నిలదీశారు. ఇలా చేయటం సరికాదని ఘర్షణకు దిగారు. పెద్దలు కల్పించుకుని వారికి సర్దిచెప్పారు. అంబులెన్స్‌లో మళ్లీ విజయవాడ ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గంమధ్యలోనే వెంకటేశ్వర్లు మృతిచెందారు. అనంతరం వెనక్కి తీసుకొచ్చి అంత్యక్రియలు పూర్తిచేశారు.

## తమ బస్సుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

**శ్రీశైలంలో కేఎస్ ఆర్టీసీ డ్రైవర్ దౌర్జన్యం**
**ఓవర్‌టేక్ చేసి అడవి మ?ధ్యలో బస్సు అడ్డగింత**
**ఏపీ డ్రైవర్‌ను వారి బస్సులో ఎక్కించి.. దోర్నాల వరకు కొట్టుకుంటూ తీసుకెళ్లిన వైనం**
**పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**



**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీశైలం,తమ బస్సుకు సైడ్ ఇవ్వలేదన్న అక్కసుతో కర్ణాటక ఆర్టీసీకి చెందిన బస్సు డ్రైవర్.. ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దౌర్జన్యానికి దిగాడు. ఆవేశంతో ఊగిపోతూ మరి కొందరు ప్రయాణికులతో కలిసి దాడికి తెగబడ్డాడు. అంతటితో ఆగకుండా వారి బస్సులోకి బలవంతంగా ఎక్కించి గంటకు పైగా బస్సును లాగిస్తూ, అలాగే కొట్టుకుంటూ తీసుకెళ్లారు. ఈ సంఘటన నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. ఆదివారం ఉదయం శ్రీశైలం శిఖరం వద్ద వరుసగా బస్సులు నిలిచాయి. ఆ బస్సుల క్రమాన్ని కాదని పక్క నుంచి వచ్చిన కేఎ?సఆర్టీసీ (కేఏ28 ఎఫ్ 2571) బస్సు రోడ్డు దిగడంతో టైర్ పంక్చర్ అయింది. ఇందుకు కారణం నువ్వేనంటూ.. అన్నమయ్య జిల్లా పీలేరు డిపోకు చెందిన (ఏపీ40జెడ్ 0616) కడప – తిరుపతి వెళ్లే ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాంద్ బాషాపై కర్ణాటక డ్రైవర్ సంగప్ప చలువాది గొడవకు దిగాడు. శిఖరం దాటి కొంత దూరం వెళ్లిన ఏపీ బస్సును మార్గ మధ్యలో ఓవర్‌టేక్ చేసి అడ్డగించాడు. పీలేరు డ్రైవర్ చాంద్‌బాషా బస్సు దిగి.. ఇదేమిటని అడగడానికి యత్నిస్తుండగా అతడిపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. దాడికి పాల్పడుతున్న డ్రైవర్, కండక్టర్లకు బస్సులోనే ఉన్న కొందరు కన్నడిగులు కూడా సహకరించారు. అందరూ కలసి డ్రైవర్ చాంద్‌బాషాను బలవంతంగా వారి బస్సులోకి ఎక్కించారు. దోర్నాల చేరే వరకు దారి పొడవునా సుమారు గంటకు పైగా ఇష్టానుసారంగా చితకబాదారు. పీలేరు బస్సులో ఉన్న మరో సహ డ్రైవర్ చాకచక్యంగా కేఎ?సఆర్టీసీ బస్సును వెంబడించి దోర్నాల పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు గణేశ్ చెక్‌పోస్టు వద్ద కర్ణాటక బస్సును అడ్డగించి చాంద్‌బాషాను విడిపించారు. ఘటనకు కారణమైన కేఎ?సఆర్టీసీ బస్ డ్రైవర్, కండక్టర్లతో పాటు దాడికి పాల్పడిన ప్రయాణికులు విరూపాక్షయ్య, మల్లికార్జునను అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు వారిని శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టినట్లు సీఐ జీవన్ గంగనాథ తెలిపారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....** హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత విడనాడాలని వైద్యశాలకు వచ్చేటటువంటి హెచ్ఐవి బాధితులు లిపట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మరియు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు సోమవారం అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్మాణం జరుగుతున్న ఏ. ఆర్ టి సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించటం హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు అందుతున్న వైద్య సేవలు గురించి స్థానిక వైద్యుల్ని అడిగి తెలుసుకోవడం జరిగినది మంత్రి మాట్లాడుతూ గతంలో అద్దంకి నియోజకవర్గ ఎయిడ్స్ బాధితులు ఏఆర్టి మందులు కొరకు ఒంగోలు వెళ్లవలసి వచ్చేదని అనారోగ్య సమస్యలతోనూ, సుదూర ప్రాంతం కారణంగాను చాలామంది హెచ్ఐవి వెడ్స్ బాధితులు మధ్యలోనే వారి యొక్క మందులు వాడటం నిలుపు వేయటం ద్వారా వారి అతి తక్కువ కాలంలోనే మరణాల బారిన పడే వాళ్ళని వారి యొక్క సమస్యలు, వారికి మెరుగైన వైద్యశాల అందించాలని లక్ష్యంతోనే అద్దంకులు ఏఆర్టి సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని నూతన భవన నిర్మాణం అతి కొద్ది కాలంలోనే పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తవుతుందని ఈ నిర్మాణం పూర్తయితే రోగులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు ఈ భవన నిర్మాణ పరిశ్రమ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లెప్రసీ మరియు టీబి ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి బాలాజీ అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర డాక్టర్ వాహిళా చౌదరి ప్రకాశం జిల్లా దిశా క్లస్టర్ ప్రివెన్షన్ మేనేజర్ ఎస్.కె అమీన్, సిఎస్ఓ సాయి హెల్ప్ వచ్చిన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అద్దంకి ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్ అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య అధికారులు మరియు సిబ్బంది హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఏ ఆర్ టి సెంటర్ సిబ్బంది




పాల్గొన్నారు....

## నూతన మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., .



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...**ప్రజలకు మెరుగైన సేవల లక్ష్యంగా పోలీస్ కార్యాలయ నిర్మాణం దిశగా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ
నూతన మార్కాపురం జిల్లాలో జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసే క్రమంలో, మార్కాపురం--పొదిలి ప్రధాన రహదారిపై రాయవరం గ్రామ సమీపంలో ఉన్న సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., పరిశీలించారు ఈ సందర్భంగా భూమి స్థితి, రవాణా సౌకర్యాల అందుబాటు, భద్రతా పరమైన అంశాలు, ప్రజలకు చేరువ, అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి అవకాశాలను సమీక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, పోలీస్ పరేడ్ గ్రౌండ్, ఆర్మ్డ్ రిజర్వ్ (ూ=) కార్యాలయం వంటి కీలక విభాగాలను ఏర్పాటు చేయడానికి అనువైన పరిస్థితులపై జిల్లా ఎస్పీ , అధికారులతో చర్చించారు. ప్రజలకు మరింత వేగవంతమైన మరియు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించే అవకాశం ఉందన్నారు.
అయితే, ప్రస్తుతంగా పరిశీలించిన భూమికి తోడు ఇంకా చదునైన మరియు అన్ని విధాలుగా అనుకూలమైన ప్రత్యామ్నాయ ప్రదేశాలను కూడా గుర్తించి పరిశీలించాలని సంబంధిత రెవిన్యూ శాఖ మరియు పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై వేమన, సంబంధిత రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు....

## నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలి!రావుల వెంకయ్య

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**నేటి యువతకు భగత్ సింగ్ సుఖదేవ్ పోరాటం స్ఫూర్తిదాయకం కావాలి అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య అన్నారు. స్థానిక కోటారెడ్డి భవన్ లో సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య పాల్గొని నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురు తిరిగి తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన గొప్ప పోరాట యోధులు అని ఆయన కొనియాడారు. నాటి బ్రిటీష్ పాలన కోవలో నేడు అమెరికా పలు దేశాలపై యుద్ధాలను సాగిస్తోందని దాని ప్రభావంతో అనేక దేశాలు ఆహార ధాన్యాలు, ముడిచమురు వంటి నిత్యావసర వస్తువుల అందక ప్రజలపై అధిక ధరల భారం పడుతుందని ఆయన అన్నారు. భారత దేశం ప్రజలు అమెరికా కుయుక్తులకు బలి కాకుండా ఉండాలంటే బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టేలా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సుఖదేవ్, భగత్ సింగ్ ల చరిత్రను నేటి యువతరానికి తెలిసేలా ప్రభుత్వాలు చర్యలను తీసుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్ర పోరాట యోధులు దేశం కోసం చేసిన త్యాగాలు ప్రతి యువతకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన




అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ప్రజా శ్రేయస్సు కు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యర్రంశెట్టి ఆనంద మోహన్, కె.మురళి, ఉప్పుటూరి మాధవరావు, లక్ష్మీ నారాయణ, బొల్లోజుల బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, జి.రాము, ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ దుర్గా ప్రసాద్, బొజ్జా చంద్ర మోహన్, ఏఐవైఎఫ్ నాయకులు కె. కృష్ణ, చంద్ర, ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ లీగల్ అడ్వైజర్ ముప్పవరపు కిషోర్, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు మహబూబ్ బాషా, ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లను ఢీకొట్టిన మరో కారు.. ముగ్గురు మృత్యువాత.. నలుగురికి తీవ్ర గాయాలు



**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేవరపల్లి/ఏలూరు క్రైం, ఓ కారు డ్రైవర్ నిద్రమత్తు ముగ్గురి ప్రాణాలను మింగేసింది. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం బైపాస్ ఫ్లైఓవర్ వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు ఓ కారు వేగంగా వెళ్తూ.. మరో రెండు కార్లను ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ సుబ్రహ్మణ్యం కథనం ప్రకారం.. కాకినాడకు చెందిన సిరియాదుల సత్యనారాయణ (53), కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి మామిడాల నారాయణమూర్తి (52), మరికొందరు ఎర్రచందనం మొక్కల కోసం ఆదివారం తెల్లవారుజామును కాకినాడ నుంచి ఏలూరు జిల్లా కణిగిరికి యెర్టిగా కారులో బయలు దేరారు. యర్నగూడెం బైపాస్ ఫ్లై ఓవర్ వద్దకు వచ్చేసరికి.. డ్రైవింగ్ చేస్తున్న కాకినాడ సర్పవరం జంక్షన్‌కు చెందిన బల్లా చిట్టిబాబు కారు నడుపుతుండగా.. నిద్రమత్తులో అదుపుతప్పి డివైడర్ దాటుకుని అవతలి రోడ్డులోకి దూసుకుపోయిం ది. ఆ రోడ్డులో ఏలూరు, రాజహేంద్రవరం నుంచి వస్తున్న రెండు కార్లను ఢీకొంది. అందులో ఒక కారులో ఉన్నవారికి ఏం కాలేదు. మరో కారులో ఉన్న ఏలూరు తం గెళ్ళమూడి ప్రాంతానికి చెందిన మహ్మద్ సలీం సిస్టి (44) మృతిచెందాడు. శనివారం కుటుంబీకులతో రంజాన్ పండుగ చేసుకుని ఆదివారం ఉదయం ఆనందంగా ఇంటి నుంచి బయలుదేరిన కాసేపటికే మృత్యువాతపడినట్టు కుటుంబీకులకు సమాచారం అందడంతో వారు కన్నీరుమున్నీరుగావిలపించారు. ప్రమాదానికి కారణమైన యెర్టిగా కారులో ఉన్న సిరియాదులసత్యనారాయణ, మామిడాల నారా యణమూర్తి అక్కడికక్కడే మృతిచెందారు. కాకినాడ సర్పవరం జంక్షన్‌కు చెందిన డ్రైవర్ బల్లా చిట్టిబాబు సహా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ బీఎన్.నాయక్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేపట్టారు.

క్రైమ్ కౌంటర్ విజయవాడ

# ‘నేను స్వామీజీని.. డబ్బులు ఇవ్వకపోతే శపిస్తా’..



**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉయ్యూరు, కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలంలోని ఆకునూరు గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన ఈ సంఘటన స్థానికులను కలవరపరిచింది. భక్తి విశ్వాసాలను ఆయుధంగా మార్చుకొని కొందరు వ్యక్తులు ఓ వృద్ధురాలిని బెదిరించి డబ్బులు వసూలు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆకునూరులో నివాసం ఉంటున్న మందాడ ప్రసాదరావు, మనీ దంపతుల ఇంటికి ఉదయం సమయంలో నలుగురు వ్యక్తులు కాషాయ వస్త్రాలు ధరించి వచ్చారు. మంత్రాలు జపిస్తూ స్వామీజీలమని చెప్పుకుంటూ ఇంటిలోకి ప్రవేశించిన వారు.. మొదట భక్తి వాతావరణాన్ని సృష్టించారు. ఆ తర్వాత అసలు రూపం బయటపెట్టారు. నీ భర్త నాకు బాగా తెలుసు. మాకు ఆశ్రమం కూడా ఉంది. అందులో గోవుల సంరక్షణ కోసం వెంటనే లక్ష రూపాయలు ఇవ్వాలంటూ బాధితురాలిని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. ఆమె వద్ద అంత డబ్బు లేదని చెప్పిన ‘డబ్బు ఇవ్వకపోతే శపిస్తాం.. మీ కుటుంబానికి కష్టాలు వస్తాయి’ అంటూ బెదిరింపులకు దిగారు. ఈ ఆకస్మిక చర్యతో భయాందోళనకు గురైన బాధితురాలు చేతిలో ఉన్న కాడికి రూ.5000 వారికి ఇచ్చింది. కానీ అక్కడితో ఆగని ఆ వ్యక్తులు మరింత డబ్బు కోసం ప్రయత్నించారు. అదే సమయంలో బాధితురాలు మనీ మేనల్లుడు తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడు నుంచి వచ్చిన వెంకట రామకృష్ణ అక్కడికి వచ్చాడు. పరిస్థితిని అర్థం చేసుకునే లోపే అతడి వద్ద నుంచి మరో వెయ్యి రూపాయలు వసూలు చేసి అక్కడి నుంచి జారుకున్నారు. ఈ సంఘటనతో షాక్‌కు గురైన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న ఉయ్యూరు రూరల్ పోలీసులు సంఘటనపై తక్షణం స్పందించారు. బాధితురాలిని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామస్తులలో ఈ ఘటన ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల ఈ తరహా మోసాలు పెరిగిపోతూ ఉండటంతో మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భక్తి పేరుతో, శాపం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అపరిచితులను ఇంట్లోకి అనుమతించకుండా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. స్వామీజీలమని చెప్పి ఇంటికి వచ్చే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఆగ్రోస్.. ఇక అంతేనా! రైతు సేవల్లో అలసత్వం

**సాగుకు ఊతమిచ్చే చర్యల్లేవ్**

**నిధులు మురిగిపోతున్నా నిమ్మకునీరెత్తినట్లే..**

**గత ప్రభుత్వంలో అవకతవకలు**

**నేటికీ నెరవేరని అచ్చెన్న విజిలెన్స్ దర్యాప్తు హామీ**

**ఎండీలుగా ఐఏఎస్‌లు కరువు**

**20 నెలలైనా ఇన్‌చార్జీలే దిక్కు**

**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వ్యవసాయ రంగానికి మేలు చేయాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఆగ్రోస్).. రైతులకు సేవలు అందించడంలో విఫలమవుతోందన్న విమర్శలు వస్తున్నాయి. దాదాపు ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ సంస్థపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో.. వ్యవసాయానికి ఊతమిచ్చే యాంత్రీకరణ చర్యలు సైతం చేపట్టకుండా అలసత్వం ప్రదర్శిస్తోంది. వివిధ శాఖలు కోరిన యంత్రపరికరాలు సరఫరాలోనూ తాత్సారం చేస్తున్న ఆగ్రోస్.. చివరికి సొంత ఆస్తులనూ నిర్లక్ష్యం చేస్తోంది.

గత ప్రభుత్వంలోనే నిర్వీర్యం!

ఇప్పటి వరకు సుమారు 50 మంది ఐఏఎస్ అధికారులు ఆగ్రోస్‌కు మేనేజింగ్ డైరెక్టర్లుగా వ్యవహరించారు. అయితే, గత ప్రభుత్వంలో నాన్ ఐఏఎ?సలకు ఆ బాధ్యతలు అప్పగించడంతో అనేక అవకతవకలకు జరిగాయి. నాటి అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయిస్తామని సంబంధిత మంత్రి అచ్చెన్నాయుడు గత నవంబరులో ప్రకటించినా.. ఇప్పటికీ విచారణ జరగలేదు. గత పాలకుల అక్రమాల వల్ల పూర్తిగా నిర్వీర్యమైన ఈ సంస్థ కూటమి ప్రభుత్వం కూడా పట్టించుకోకుండా.. ఇన్‌చార్జి ఎండీలతోనే కాలం గడుపుతోంది. గత 20 నెలలుగా వ్యవసాయశాఖ డైరెక్టర్లకే ఆగ్రోస్ ఎండీ బాధ్యతలు అప్పగించింది. గతేడాది నెల్లూరు జిల్లాకు చెందిన మాలేపాటి సుబ్బానాయుడును చైర్మన్‌గా నియమించగా, ఆయన గత అక్టోబరులో ఆకస్మికంగా మరణించారు. అప్పటి నుంచి చైర్మన్ పోస్టు భర్తీ చేయలేదు. దీంతో పూర్తి స్థాయి పర్యవేక్షణ లేక ఆగ్రోస్‌లో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. గతేడాది కొన్ని జిల్లాల రైతులకు వాటర్ షెడ్ పరికరాలను సరఫరా చేయించాలని పంచాయతీరాజ్‌శాఖ ఆగ్రోస్‌ను కోరింది. అయితే గత ప్రభుత్వ పెద్దలకు చెందిన కంపెనీకి టెండరు కట్టబెట్టేందుకు అధికారులు నిబంధనలనే మార్చేశారు. దీంతో నానా రచ్చ జరిగి, ఇతర కంపెనీలకు చెందిన ఐదుగురు కోర్టును ఆశ్రయించగా, పాత టెండరును నిలిపివేసి, తిరిగి స్వల్పకాల టెండరు పిలిచి, రైతులకు వాటర్‌షెడ్ పరికరాలను వెంటనే సరఫరా చేయాలని గత జనవరిలో కోర్టు ఆగ్రోస్‌కు తేల్చిచెప్పింది. అయినా ఇంత వరకు టెండర్లు పిలవలేదని సమాచారం. ఈ మార్చిలోపు ఖర్చు చేయాల్సిన నిధులు మురిగిపోయే పరిస్థితులున్నా.. అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు.

అటకెక్కిన ప్రాసెసింగ్ యూనిట్లు రాష్ట్రంలో దాదాపు 20 మున్సిపాలిటీలు జేసీబీలు, కంపోస్ట్ ట్రాక్టర్లు, గార్బేజ్ మిషన్లు, వాటర్ ట్యాంకులు, ట్రాలీలు వంటి పనిముట్ల కోసం ధరల పట్టిక ఇవ్వాలని కోరుతున్నా కనీసం ధరల వివరాలు కూడా ఆగ్రోస్ అధికారులు ఇవ్వడంలేదని తెలుస్తోంది. దీని వల్ల రూ.5–6కోట్ల టర్నోవర్ ఆగిపోయింది. ఆగ్రోస్‌కు నూజివీడు, తిరుపతిలో ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌ను లీజుకు ఇస్తే.. ఏటా దాదాపు రూ.25లక్షల వరకు ఆదాయం వచ్చేది. కానీ ఆ యూనిట్లను లీజుకు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడంతో ఆదాయం పోతోంది. అలాగే గుంటూరులో ఆగ్రోస్‌కు సొంత వర్క్‌షాప్ ఉంది. గతంలో వాటర్ ట్యాంకర్లు, ట్రాక్టర్ ట్రైలర్లు, డంపర్ బిన్లు తయారు చేసి, విక్రయించేవారు. వర్క్‌ష?పలో తగిన సిబ్బంది ఉన్నా.. వారి సేవలను వినియోగించుకోవడం లేదు. దీంతో ఆగ్రోస్ ఆదాయానికి గండిపడుతోంది.

# వారికో న్యాయం.. మాకో న్యాయమా?


**రిజర్వేషన్లు పాటించని ప్రొఫెసర్ల కొనసాగింపు**

**పాటించిన అసోసియేట్, అసిస్టెంట్‌లకు అన్యాయం**

**ప్రొఫెసర్ పోస్టులకు మాత్రమే మేలు చేసిన వైసీపీ ప్రభుత్వం**

**పలు అంశాలపై న్యాయ వివాదం.. న్యాయం కోసం అభ్యర్థుల డిమాండ్**

**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల అంశంలో ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని 2018లో ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అప్పట్లో ఒకే జీవో ద్వారా నోటిఫికేషన్లు ఇవ్వగా ప్రొఫెసర్లకు ఒక న్యాయం.. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మరొక న్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన ద్వంద్వ విధానంపై పునఃసమీక్షించి న్యాయం చేయాలని కోరుతున్నారు. 2019కు ముందు టీడీపీ ప్రభుత్వం యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది కొరతను అధిగమించేందుకు 91 ప్రొఫెసర్, 185 అసోసియేట్ ప్రొఫెసర్, 1,109 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేసింది. తద్వారా 14 యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది అందుబాటులోకి వస్తారు. 2017 డిసెంబరు, 2018 జనవరిలో ఈ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. అప్పటికి అమల్లో ఉన్న రిజర్వేషన్ విధానం, యూనివర్సిటీ యూనిట్‌గా దీనిలో ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ విభాగాలకు రోస్టర్ విధానం అమలు చేస్తూ ఈ నోటిఫికేషన్లు వెలువడ్డాయి. వాటి ఆధారంగా రాత పరీక్షలు నిర్వహించగా 3,436 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఉత్తీర్ణత సాధించారు. వారిని ఇంటర్వ్యూలకు సైతం పిలిచారు. ఆ తర్వాత రిజర్వేషన్ అంశం తెరపైకి రావడంతో ప్రక్రియను నిలిపివేశారు. మరోవైపు అసోసియేట్ ప్రొఫెసర్,



ప్రొఫెసర్ పోస్టులకు రాత పరీక్ష లేకపోవడంతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు.

రోస్టర్‌పై న్యాయ వివాదాలు

ఈ నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత 2018 ఏప్రిల్‌లో ప్రభుత్వం మహిళలు, దివ్యాంగులకు హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. కాగా, అప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు హారిజంటల్‌కు ముందున్న రోస్టర్ అమలు చేశారు. అలాగే యూనివర్సిటీ యూనిట్‌గా అందులో ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ విభాగాలకు రోస్టర్ అమలుచేశారు. ఆ తర్వాత సబ్జెక్టు రోస్టర్‌గా పోస్టులు భర్తీచేయాలని యూజీసీ ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వులు కూడా ఈ నోటిఫికేషన్ల అనంతరం అమల్లోకి వచ్చాయి. అయితే, హారిజంటల్ రిజర్వేషన్ విధానం అమలు చేయలేదని, యూజీసీ రోస్టర్ విధానం కూడా అమలు కాలేదని కొందరు కోర్టులకు వెళ్లారు. దీంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు ఆపేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థుల ఫలితాలను వెల్లడించలేదు. కానీ ప్రొఫెసర్ పోస్టులకు మాత్రం ఫలితాలు ఇచ్చి, 29 మందిని ప్రొఫెసర్లుగా ఎంపిక చేశారు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రిజర్వేషన్ అమలుచేయగా... ప్రొఫెసర్ పోస్టులకు ఎలాంటి రిజర్వేషన్లు అమలుచేయలేదు.

వైసీపీ ప్రభుత్వంలో అవే నిబంధనలు

వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ సమీప బంధువు ఈసీ సురేంద్రనా?థ్‌రెడ్డి కోసం ప్రత్యేకంగా యోగి వేమన విశ్వవిద్యాలయంలో రెండు ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు అమలుచేసిన రిజర్వేషన్ విధానాన్నే ఆ నోటిఫికేషన్లలోనూ పాటించారు. కొత్తగా వచ్చిన హారిజంటల్ రిజర్వేషన్ విధానం అమలుచేయలేదు. కాగా, జగన్ బంధువు సురేంద్రనాథ్‌రెడ్డి బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా ఎంపిక కావడం విశేషం. అయితే వీటిలో రిజర్వేషన్లు పాటించలేదని న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు కావడంతో మొత్తం నోటిఫికేషన్లను హైకోర్టు రద్దుచేసింది. దీనిపై ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో నాటి వైసీపీ ప్రభుత్వం కోర్టులో ద్వంద్వ వాదనలు వినిపించింది. సురేంద్రనాథ్‌రెడ్డి కోసం ప్రొఫెసర్లను కొనసాగిస్తామని న్యాయస్థానానికి తెలిపిన గత ప్రభుత్వం, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల అంశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో 22 మంది ప్రొఫెసర్లు ఇప్పటికీ కొనసాగుతుండగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మాత్రం ఎలాంటి న్యాయం జరగడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం అయినా తమకు న్యాయం చేయాలని, ప్రొఫెసర్లతో పాటు తమనూ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# ఆర్టీఐ కమిషనర్‌పై రిట్ పిటిషన్!

**హైకోర్టులో దాఖలు చేసిన దేవదాయ శాఖ అధికారులు**

**ఉద్యోగి కోరిన సమాచారం ఇవ్వమని ఆదేశించినందుకే..**




**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర సమాచార సమాచార కమిషనర్‌పై దేవాదాయ శాఖ అధికారులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దేవదాయ శాఖలో సీనియర్ అసిస్టెంట్ల సీనియారిటీ జాబితా, పదోన్నతులకు సంబంధించిన నోట్‌ఫైల్ కావాలని అదే శాఖకు చెందిన ఓ ఉద్యోగి సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. సాధారణంగా ఇది పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి స్థాయిలో ఇచ్చే సమాచారమే. కానీ దేవదాయ శాఖ అధికారులు మాత్రం అడిగిన సమాచారం ఇచ్చేది లేదని సదరు ఉద్యోగికి స్పష్టం చేశారు. దీంతో ఆయన ఫస్ట్ అపిలేట్ ఆథారిటీని సంప్రదించారు. అయినా ఫలితం లేకపోవడంతో విషయం ఆర్టీఐ కమిషనర్ కోర్టులోకి చేరింది. ఉద్యోగి కోరిన సమాచారం ఆర్టీఐ నిబంధనల మినహాయింపులోకి వచ్చేది కాదని, ఆ వివరాలు వెంటనే ఇవ్వాలని ఆర్టీఐ కమిషనర్ మొదటి విచారణలోనే ఆదేశించారు. దీనిపై దేవదాయ శాఖ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి స్పందించి.. సమాచారం ఇవ్వడానికి తాము సిద్ధంగానే ఉన్నామని, కానీ శాఖలో ఎస్టాబి?ష్మెంట్ అధికారులు సహకరించడం లేదని చెప్పారు. దీంతో ఎస్టాబి?ష్మెంట్ అధికారులు రెండో విచారణకు వచ్చి వివరణ ఇవ్వాలని ఆర్టీఐ కమిషనర్ ఆదేశించారు. దీంతో విచారణకు హాజరైన అధికారులు సీనియారిటీ జాబితా, నోట్‌ఫైళ్లను ఇవ్వొద్దని దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశించడంతోనే సమాచారం ఇవ్వడం లేదని ఆర్టీఐ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టీఐ పరిధిలోకి వచ్చే ఏ సమాచారాన్ని అయినా దరఖాస్తుదారులకు ఇవ్వాల్సిందేనని, దీనిని ఎవ్వరూ ఆపడానికి లేదని, సదరు ఉద్యోగి అడిగిన సమాచారం వెంటనే ఇవ్వాలని ఆర్టీఐ కమిషనర్ మరోసారి సూచించారు. రెండుసార్లు జరిగిన విచారణలోనూ దేవదాయ శాఖ అధికారులు ఆర్టీఐ కమిషనర్ ఆదేశాలను పాటించలేదు. సదరు ఉద్యోగికి సమాచారం ఇవ్వనేలేదు. మూడోసారి విచారణకు హాజరైన దేవదాయ శాఖ అధికారులు.. సమాచారం ఇవ్వడానికి కమిషనర్ ఆంగీకరించడం లేదని, ఆ వివరాలు ఇవ్వలేమని స్పష్టం చేశారు. దీంతో సెక్షన్ 5, 7 ప్రక్రారం పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని ఎవరూ ప్రభావితం చేయడానికి లేదని, వారు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే వాతావరణం కల్పించాలని ఆర్టీఐ కమిషనర్ తెలిపారు. దేవదాయ శాఖలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని, ఆర్టీఐ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను వ్యతిరేకించినా, అడ్డుకున్నా, చివరికి ఆలస్యం చేసినా చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగి కోరిన సీనియారిటీ జాబితాతో పాటు నోట్‌ఫైల్ వెంటనే ఇవ్వాలని మరోసారి ఆదేశించారు. లేకుంటే సెక్షన్ 20 కింద దేవదాయ శాఖ కమిషనర్‌కు జరిమానా విధించడంతో పాటు ఆయనపై చర్యలకు ఆదేశిస్తామని హెచ్చరించారు. దీంతో ఆర్టీఐ కమిషనర్‌పై దేవదాయ శాఖ అధికారులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీఐ కమిషనర్ ఆదేశం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని, సమాచార హక్కు చట్టం ప్రకారం మినహాయింపు ఉన్న సమాచారం ఇవ్వాలని ఆదేశిస్తున్నారని, దీనిపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ వారంలో దీనిపై హైకోర్టులో విచారణ జరగనుంది. ప్రభుత్వం జోక్యం చేసుకుంటే తప్ప ఈ వ్యవహారం సద్దుమణిగేలా లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 240 చోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

**మార్చి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరురూరల్, నెల్లూరురూరల్ నియోజకవర్గంలో ఏకకాలంలో 240చోట్ల అభివృద్ధి పనులకు ఆదివారం కూటమి నాయకులు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో భాగంగా నెల్లూరు పరిధిలోని పడారుపల్లి వద్ద సీసీరోడ్లు, డ్రెయిన్లకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేయర్ సుజాత ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించారు. నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల వద్దనున్న పారిశ్రామిక వాడకు త్వరలో ఓ పరిశ్రమ రాబోతున్నట్టు ఈసందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్, నెల్లూరు నగర మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, జనసేన నాయకులు సుజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే రూరల్ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానికంగా ఉండే టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, స్థానికుల నేతృత్వంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు వేడుకగా జరిగాయి.



క్రైమ్ కౌంటర్
సినిమా
మంగళవారం 24 మార్చి 2026



# నేను లక్షల్లో సంపాదిస్తున్నా.. వాడికి రూ. 12 వేలు..

సీరియల్స్ ద్వారా ముజాన్నీ క్రేజ్ సొంతం చేసుకుంది అందాల భామ కీర్తి భట్. ఆతర్వాత బిగ్ బాస్ గేమ్ షోలో పాల్గొంది ఈ అందాల తార. గతంలో ఓ ఇంటర్వ్యూలో కీర్తి భట్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. కీర్తి భట్ మాట్లాడుతూ తన బ్రేకప్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. తాను మొదట్లో అంత సులభంగా ఎవరినీ నమ్మే వ్యక్తిని కానని, కానీ ఆ వ్యక్తి పట్టుదలగా తనను ఫాలో అయ్యి, తన తల్లిదండ్రులను ఒప్పించి, తనను ప్రేమించమని కోరడంతో ఒకే చెప్పా అని తెలిపింది. వారి ప్రేమ పెళ్లి ప్రపోజల్ వరకు వెళ్లిందని తెలిపింది. తాను తన మాజీ ప్రియుడి ఆదాయం గురించి గానీ, అతని ఇల్లు చిన్నదని గానీ ఎప్పుడూ ఆలోచించలేదని ఆమె తెలిపింది. ఇద్దరూ కలిసి కష్టపడితే మంచి జీవితాన్ని, పెద్ద ఇంటిని నిర్మించుకోవచ్చని గట్టిగా నమ్మాను అని తెలిపింది.అయితే, కాలక్రమేణా వారి సంబంధం దారుణంగా మారిందని కీర్తి భట్ ఆవేదన వ్యక్తం చేసింది. సీరియల్ నటిగా తాను ఇతర నటులతో కలిసి షోలకు వెళ్లడం, డ్యాన్స్ చేయడం, రీల్స్ చేయడం వంటివి తన వృత్తిలో భాగమని, కానీ తన మాజీ ప్రియుడు, అతని తల్లి తనపై అనుమానం పెంచుకోవడం ప్రారంభించారని ఆమె తెలిపారు. ఈ నిరంతర అనుమానాలతో నరకం అనుభవించా అని ఆమె తెలిపింది. అతను ఒక సీరియల్‌లో సహాయక పాత్ర పోషిస్తూ నెలకు రూ.8,000–12,000 మాత్రమే సంపాదిస్తుంటే, తాను ప్రధాన పాత్రలో నటిస్తూ మంచి పారితోషికం అందుకుంటున్నానని తెలిపింది.బ్రేకప్ అయ్యే సమయంలో తన మాజీ ప్రియుడు సైకో లాగా ప్రవర్తించాడని, తన తల్లి మాటనే విన్నాడని, తన పక్షాన నిలబడలేదని కీర్తి భట్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన గురించి అతని తల్లి తప్పుగా చెప్పినప్పుడు కూడా, తాను అలాంటి అమ్మాయిని కాదని అతను చెప్పలేదని కీర్తి తెలిపింది. బిగ్ బాస్ షోకు వెళ్ళడానికి 10 రోజుల ముందు తన పాప చనిపోయిందని, అప్పుడే తన ప్రేమ కూడా బ్రేకప్ అయిందని కీర్తి భట్ ఎమోషనల్ అయ్యింది. ఆ తర్వాత కొన్ని రోజులకే, తన మాజీ ప్రియుడి కుటుంబం తన చనిపోయిన పాపకు డీఎన్ఏ పరీక్ష అడిగిందని, అది వారిదే అయి ఉండొచ్చని అన్నారని ఆమెకు తెలిసింది. ఈ విషయం తనను ఎంతగానో బాధించిందని, తాను ఈ విషయం గురించి ఏడ్చానని పేర్కొన్నారు. అంతేకాకుండా, తాను తన మాజీ ప్రియుడిని డబ్బు అడిగానని తప్పుడు ఆరోపణలు చేశారని, తన లక్షల్లో సంపాదిస్తున్నప్పుడు రూ.12,000 సంపాదించే వ్యక్తిని ఎందుకు అడుగుతానని ఆమె చెప్పుకొచ్చింది. కర్మ తిరిగి వస్తుందని తాను గట్టిగా నమ్ముతున్నానని, తాను వృత్తిపరంగా ఎదిగినా, అతను మాత్రం ఇప్పటికీ అదే సహాయక పాత్రలో ఉన్నాడని ఆమె అన్నారు. తన జీవితం చాలా బాగుందని, మంచి మార్గంలో వచ్చిందని కీర్తి భట్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.







# చియా సీడ్స్ Vs సబ్జా సీడ్స్..

ఎండలు మండిపోతున్నాయి. ఇలాంటి సమయంలో శరీరాన్ని లోపలి నుండి చల్లబరుచుకోవడం చాలా ముఖ్యం. ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన గింజలు చియా, సబ్జా. చూడటానికి ఒకేలా ఉన్నా, వీటి పోషకాలు, ఉపయోగించే విధానంలో కొన్ని కీలక మార్పులు ఉన్నాయి. హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం.. ఈ గింజల వల్ల కలిగే ప్రయోజనాలు, వీటిని తినేటప్పుడు మనం చేసే పొరపాట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పోషకాల గని: చియా – సబ్జా

ఈ రెండు గింజలు పరిమాణంలో చిన్నవైనా, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా పెద్దది. వీటిలో ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తాయి. సబ్జా గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

తినే సరైన విధానం ఏంటి?

ఈ గింజలను ఎలా పడితే అలా కాకుండా, శాస్త్రీయంగా తీసుకుంటేనే పూర్తి ఫలితం ఉంటుంది..

నానబెట్టడం తప్పనిసరి: చియా, సబ్జా గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టడం ఉత్తమం. నానిన తర్వాత ఇవి జెల్ లాగా మారుతాయి.

డిటాక్స్ డ్రింక్: ఉదయాన్నే ఒక గ్లాసు నీటిలో నానబెట్టిన గింజలు, కొద్దిగా నిమ్మరసం కలుపుకుని తాగితే శరీరం నుండి విష పదార్థాలు బయటకు పోతాయి.

ఇతర మార్గాలు: వీటిని పెరుగు, స్మూతీలు, పుడ్డింగ్‌లు లేదా కొబ్బరి నీటిలో కలుపుకుని కూడా తీసుకోవచ్చు.

ఈ పొరపాట్లు అస్సలు చేయకండి

చాలా మంది ఈ గింజలను తీసుకునేటప్పుడు చేసే చిన్న చిన్న పొరపాట్లు ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

నేరుగా తినకూడదు: ఎండు గింజలను ఎప్పుడూ నేరుగా మింగకూడదు. ఇవి గొంతులో అడ్డుపడే ప్రమాదం ఉంది.

అతిగా వద్దు: రోజుకు 2 టీస్పూన్ల కంటే ఎక్కువ నానబెట్టిన గింజలను తీసుకోకపోవడమే మంచిది. అతిగా తింటే జీర్ణ సమస్యలు రావచ్చు.

నీరు తక్కువగా తాగడం: ఈ గింజలలో ఫైబర్ ఎక్కువ కాబట్టి, వీటిని తిన్నప్పుడు రోజంతా తగినంత నీరు తాగుతూ ఉండాలి.

వీరు జాగ్రత్తగా ఉండాలి

కిడ్నీ సమస్యలు ఉన్నవారు: స్టేజ్ 3 కిడ్నీ ఫెయిల్యూర్ బాధితులు చియా గింజలను తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఎలక్ట్రోలైట్లను చాలా పరిమితంగా తీసుకోవాలి.

అలెర్జీ బాధితులు: మీకు నువ్వులు లేదా వేరుశెనగలతో అలెర్జీ ఉంటే, చియా గింజల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలి. వీటిలోని ప్రొటీన్ వల్ల కొంతమందికి అలెర్జీ వచ్చే అవకాశం ఉంది. మందులు వాడుతున్న వారు: ఏదైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నట్లయితే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే వీటిని డైట్‌లో చేర్చుకోవాలి. చియా – సబ్జా గింజలు వేసవిలో మన ఆరోగ్యానికి రక్షణ కవచాలు. సరైన పద్ధతిలో, సరైన మోతాదులో తీసుకుంటే ఇవి మీ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, మిమ్మల్ని రోజంతా ఉల్లాసంగా ఉంచుతాయి.



# ఎండాకాలం జాగ్రత్త..

కడుపు సమస్యలకు అరటిపండ్లు, బొప్పాయి వంటి పండ్లను తినడం చాలా మంచిది. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది.. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల, మలబద్ధకంతో బాధపడేవారు బొప్పాయి తినాలని సలహా ఇస్తారు. ఇది ఆరోగ్యానికి అనేక ఇతర విధాలుగా కూడా మేలు చేస్తుంది. అయితే, బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉంది. కావున.. వేసవి కాలంలో బొప్పాయి పండును తినవచ్చా..? దీనిని వేసవిలో తినడం సురక్షితమేనా, లేదా దాని వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందా అని చాలా మంది సందేహం వ్యక్తంచేస్తుంటారు. ఎందుకంటే, ఈ సమయంలో శరీరాన్ని చల్లబరచడానికి, చల్లదనాన్నిచ్చే గుణం ఉన్న పండ్లను తినమని సిఫార్సు చేస్తారు. కాబట్టి, వేసవిలో బొప్పాయి తినవచ్చా? లేదా..? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు..? లాంటి విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం..

నిపుణులు ఏమంటున్నారు?

మీరట్‌కు చెందిన డైటీషియన్ అయేషా పర్వీన్ వివరించిన ప్రకారం.. బొప్పాయిని తేలికపాటి వేడినిచ్చేదిగా పరిగణించినప్పటికీ, ముఖ్యంగా పండినప్పుడు తింటే అది చల్లదనాన్ని కూడా ఇస్తుంది. వేసవిలో బొప్పాయి తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, ఎందుకంటే ఇందులో అధిక నీటి శాతం ఉంటుంది.. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, వడదెబ్బ నుండి రక్షించడానికి సహాయపడుతుంది.

బొప్పాయి జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. బొప్పాయిలోని ఎంజైమ్‌లు కడుపును శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది చర్మం కాంతివంతంగా ఉండటానికి కూడా దోహదపడుతుంది. బొప్పాయిలో కేలరీలు తక్కువగా, పీచుపదార్థం ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ఒక మంచి ఎంపిక.

# కెప్టెన్‌గా మారిన తొలి సీజన్‌లోనే ఐపీఎల్ కప్పు.

ఐపీఎల్ చరిత్రలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదే కప్పు కొట్టడం అంటే మామూలు విషయం కాదు. ఎంతో మంది దిగ్గజ ఆటగాళ్లు ఏళ్ల తరబడి శ్రమించినా దక్కని ఈ అరుదైన గౌరవం, కేవలం నలుగురు వీరులకు మాత్రమే దక్కింది. 18 ఏళ్ల ఐపీఎల్ ప్రస్థానంలో తమ కెప్టెన్సీ మార్క్‌ను మొదటి సీజన్‌లోనే చూపించి, జట్టుకు ట్రోఫీని అందించిన ఆ నలుగురు కెప్టెన్ల గురించివివరంగా తెలుసుకుందాం. విశేషమేమిటంటే, ఈ నలుగురిలో ముగ్గురు మన భారతీయులే కావడం మనకు గర్వకారణం. ఐపీఎల్ చరిత్రలో మొట్టమొదటి సీజన్‌లోనే కెప్టెన్‌గా కప్పు కొట్టిన ఘనత దివంగత లెజెండరీ స్పిన్నర్ షేన్ వార్న్‌కు దక్కుతుంది. 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఎవరూ పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. ఆ జట్టులో పెద్ద స్టార్ ప్లేయర్లు లేకపోయినా, షేన్ వార్న్ తన అద్భుతమైన నాయకత్వ పటిమతో యువ ఆటగాళ్లను ముందుకు నడిపించాడు. ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి, రాజస్థాన్ రాయల్స్‌ను ఐపీఎల్ చరిత్రలో తొలి ఛాంపియన్‌గా నిలిపాడు. ఓ అనామక జట్టును విజేతగా నిలిపి కెప్టెన్సీ అంటే ఇలా ఉండాలి అని ప్రపంచానికి చాటిచెప్పాడు.

ముంబై ఇండియన్స్ అప్పటికే ఎంతో మంది దిగ్గజ కెప్టెన్ల కింద ఆడింది కానీ కప్పు మాత్రం దక్కలేదు. అయితే 2013 సీజన్ మధ్యలో రికీ పాంటింగ్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన రోహిత్ శర్మ, ఆ ఏడాది ముంబైకి తొలి ఐపీఎల్ టైటిల్‌ను అందించాడు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి సీజన్‌లోనే ట్రోఫీని గెలవడం ద్వారా రోహిత్ తన సత్తా చాటాడు. అప్పటి నుంచి మొదలైన రోహిత్ హవా.. ముంబైకి ఏకంగా ఐదు ఐపీఎల్ ట్రోఫీలను అందించే వరకు కొనసాగింది. ముంబై ఫ్రాంచైజీ తలరాతను మార్చిన కెప్టెన్‌గా రోహిత్ చరిత్రలో నిలిచిపోయాడు.

2022 ఐపీఎల్ సీజన్ హార్దిక్ పాండ్యా కెరీర్‌లో ఒక మైలురాయి. కొత్తగా ఏర్పడిన గుజరాత్ టైటాన్స్ జట్టుకు హార్దిక్ తొలిసారి కెప్టెన్‌గా వ్యవహరించాడు. అసలు హార్దిక్ కెప్టెన్సీ చేయగలడా అని సందేహించిన వారికి తన ఆటతో, ఆలోచనలతో సమాధానం చెప్పాడు. జట్టును సమర్థవంతంగా నడిపిస్తూ, తొలి సీజన్‌లోనే గుజరాత్ టైటాన్స్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. ఐపీఎల్‌లోకి కొత్తగా వచ్చిన ఒక జట్టు, ఒక కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో టైటిల్ గెలవడం ఒక అద్భుతం అనే చెప్పాలి. ఈ విజయంతో హార్దిక్ తనలోని నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చాటాడు ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన విజయం ఏదైనా ఉందంటే అది 2025లో ఆర్సీబీ (=జదీ) సాధించిన విజయమే. విరాట్ కోహ్లీ వంటి మహామహులు ఎన్నో ఏళ్లుగా శ్రమించినా దక్కని ట్రోఫీని, కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలోనే రజత్ పాటిదార్ సాధించి పెట్టాడు. యువ ఆటగాడైన పాటిదార్‌పై నమ్మకంతో ఆర్సీబీ యాజమాన్యం కెప్టెన్సీ అప్పగించగా, ఆ నమ్మకాన్ని వంద శాతం నిలబెట్టుకున్నాడు. 2025 సీజన్‌లో జట్టును అద్భుతంగా నడిపిస్తూ బెంగళూరు అభిమానుల 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. ఆర్సీబీ చరిత్రలో బంగారు అక్షరాలతో లిఖించదగ్గ కెప్టెన్‌గా పాటిదార్ నిలిచిపోయాడు.



# అశ్విన్ షాకింగ్ కామెంట్స్

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే రాజస్థాన్ రాయల్స్ శిబిరంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. జట్టును సుదీర్ఘకాలం నడిపించిన సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు వెళ్లడంతో, అనూహ్యంగా యువ సంచలనం రియాన్ పరాగ్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది ఫ్రాంచైజీ. ఈ సంచలన నిర్ణయంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పరాగ్‌కు పగ్గాలు ఇవ్వడం వెనుక ఉన్న వ్యూహాన్ని విశ్లేషిస్తూనే, తన మనసులో ఉన్న మరో పేరును బయటపెట్టారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ ఎంపికపై అశ్విన్ స్పందిస్తూ.. తన మనసులో రవీంద్ర జడేజా పేరు మెదిలిందని కుండబద్దలు కొట్టారు. అంతర్జాతీయ స్థాయిలో, ఐపీఎల్‌లో అపారమైన అనుభవం ఉన్న జడేజా జట్టును నడిపిస్తారని, రియాన్ పరాగ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమిస్తారని తాను ఊహించినట్లు అశ్విన్ తెలిపారు. జడేజా లాంటి సీనియర్ ఆటగాడు కెప్టెన్సీ చేస్తే జట్టులో స్థిరత్వం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. పరాగ్‌పై నమ్మకానికి కారణం ఇదే అయితే, ఫ్రాంచైజీ రియాన్ పరాగ్ వైపు మొగ్గు చూపడం వెనుక బలమైన కారణం ఉందని అశ్విన్ విశ్లేషించారు. అస్సాం జట్టుకు దేశీవాళీ క్రికెట్‌లో పరాగ్ కెప్టెన్సీ చేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా, గత దశాబ్ద కాలంగా ఐపీఎల్‌లో కొనసాగుతున్న పరాగ్‌కు జట్టు వాతావరణంపై పూర్తి పట్టు ఉంది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయమైనా చాలా పక్కాగా, ముందస్తు ప్రణాళికతోనే తీసుకుంటుందని, పరాగ్‌తో సుదీర్ఘ చర్చల తర్వాతే ఈ బాధ్యతలు అప్పగించి ఉండొచ్చని అశ్విన్ పేర్కొన్నారు.

యంగ్ కెప్టెన్ ముందున్న సవాళు కెప్టెన్‌గా ఎంపికవ్వడం సులభమే కానీ, ఐపీఎల్ లాంటి సుదీర్ఘ టోర్నమెంట్‌లో జట్టును నడిపించడం కత్తిమీద సామేనని అశ్విన్ హెచ్చరించారు. వరుస విజయాలు వచ్చినప్పుడు బాగుంటుంది కానీ, ఓటములు ఎదురైనప్పుడు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణాన్ని చక్కదిద్దడం, కోచింగ్ స్టాఫ్‌తో సమన్వయం చేసుకోవడం పరాగ్‌కు పెద్ద పరీక్ష అని చెప్పారు. ముఖ్యంగా తన బ్యాటింగ్ ఫామ్‌ను కాపాడుకుంటూనే, జట్టు వ్యూహాలను అమలు చేయాల్సి ఉంటుందని సూచించారు.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In